సరిహద్దులో ఒడిశా మద్యం పట్టివేత

విశాలాంధ్ర-మెళియాపుట్టి: సరిహద్దులో ఒడిశా మద్యాన్ని ఎస్ఈబీ సిబ్బంది పట్టుకున్నారు. ఎన్నికలు మరో రెండు రోజుల్లో జరగనున్న నేపథ్యంలో శనివారం మండలంలోని పట్టుపురం సరిహద్దులో ఎస్ఈబీ సిబ్బంది పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో 36 పెట్టెలలో సుమారు 1728 బాటిల్లను ఓ ఆటోలో అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నారు. దీంతో ఆటో యాజమాని, డ్రైవర్ల పై కేసు నమోదు చేశారు. అనంతరం మద్యాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్టు తెలిపారు. ఎన్నికల దృష్ట్యా ఓటర్లకు ప్రభావితం చేసేందుకు తరలిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రశాంత వాతావరణంలో పోలింగ్‌కు సర్వం సిద్ధం

- 18.92 లక్షల ఓటర్లు, 2358 పోలింగ్ కేంద్రాలు
- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: భారతదేశ అతి పెద్ద ప్రజాస్వామ్య ఓట్ల పండుగలో జాతి, కుల, మతాలకు అతీతంగా ఎన్నికల ప్రాభవాన్ని నిలబెట్టేలా, నిష్పక్షపాతంగా ప్రతీ ఒక్కరూ ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికలు 2024కు సంబంధించి ఈనెల 13వ తేదీ సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరగనున్న పోలింగ్ కోసం జిల్లాలో చేసిన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ జి.ఆర్ రాధిక, అసిస్టెంట్ కలెక్టర్ రాఘువేంద్ర మీనాతో కలిసి ఆయన కలెక్టర్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హింసకు తావులేని, రీ పోలింగ్ నకు అవకాశం ఇవ్వని ఎన్నికల కోసం జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని చెప్పారు. రాజ్యాంగంపై విశ్వాసంతో, దేశ సంప్రదాయాలను గౌరవించి ఓటు హక్కు వినియోగించు కోవడంలో ఎలాంటి ప్రలోభాలకు గురి కావొద్దని కోరారు. ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్యవంతులు కావాలని, వివాదాలకు ఆస్కారం లేకుండా పోలింగ్ ప్రక్రియ స్వేచ్ఛాయుత వాతావరణంలో, ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు తగ్గ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు.

- 18,92,457 మంది ఓటర్లు... జిల్లాలో 8 నియోజకవర్గాల పరిధిలో 2358 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 18,92,457 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో పురుషులు 9,29,859 మంది కాగా, స్త్రీలు 9,45,945 మంది ఉన్నారని, వీరిలో సర్వీస్ ఓటర్లు (సైనికోద్యోగులు)16448 మంది, 85 ఏళ్లకు పైబడిన వారు 11,422, దివ్యాంగ ఓటర్లు 21,546 మంది ఉన్నట్టు చెప్పారు.

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 520... జిల్లాలో 2358 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా, వాటిలో 298 ప్రాంతాలలో 520 పోలింగ్ స్టేషన్లను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు తెలిపారు.

- 1655 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్... జిల్లాలో 70.18 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేసేందుకు ఏర్పాటు చేసాం. పోలింగ్ సరళిని లైవ్ ద్వారా జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షిస్తామన్నారు. మొత్తం 1655 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ జరగనుంది. నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా, ఇంటర్నెట్ ఉండేలా పూర్తి చర్యలు తీసుకున్నాం. అంతేకాకుండా 333 మంది వీడియోగ్రాఫర్లు సహాయంతో పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు చిత్రీకరిస్తామన్నారు.

- 1000 వాహనాల సిద్ధం... పోలీసుల బందోబస్తు మినహా ఈ ఎన్నికల కోసం 569 వివిధ రకాల వాహనాలు సిద్ధం చేశామని, పోలీసు వాహనాలు కూడా కలిపితే 1000 వాహనాలు పోలింగ్ లో భాగంగా ఉంటాయి. 268 రూట్లలో 2358 పోలింగ్ కేంద్రాలను ఇవి కవర్ చేస్తాయన్నారు.

- రిసెప్షన్ కేంద్రంగా శివాని ఇంజనీరింగ్ కళాశాల... గడిచిన ఎన్నికలలో రిసెప్షన్ కేంద్రం వద్ద నెలకొన్న ట్రాఫిక్ ఇబ్బందుల దృష్ట్యా ఈసారి మరింత పకడ్బందీగా రిసెప్షన్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసామని, శివాని ఇంజనీరింగ్ కళాశాలలో రిసెప్షన్ కి ఏర్పాట్లు చేసామని. వచ్చే నెల నాలుగో తేదీన అక్కడే కౌంటింగ్ కూడా ఉంటుందన్నారు.

- ప్రచారాలు చేయరాదు... ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం పోలింగ్ తేదికి 48 గంటల ముందు అనగా ఈనెల 11వ తేదీ సాయంత్రం 6.00 గంటల నుంచి ప్రచారం ఆపేయాల్సివుంటుంది. ఈ సైలెన్స్ పీరియడ్ లో ఎవరు ప్రచారం చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము. ఈనెల 12, 13 తేదీల్లో మద్యం అమ్మకాలు నిలిపి వేస్తున్నాము. పత్రికలలో రాజకీయ పార్టీల ప్రకటనలకు 48 గంటలకు ముందుగానే ఎంసీఎంసి కమిటీ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

- ఉదయం ఏడు గంటలకు పోలింగ్... ఎట్టి పరిస్థితుల్లోనూ ఉదయం 7.00 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలి. అందుకు సిబ్బందికి అన్ని రకాల శిక్షణలు ద్వారా తర్ఫీదు ఇచ్చామన్నారు. కొన్నిచోట్ల సాయంత్రం 6 గంటలు దాటినా క్యూ లైన్ లలో వేచి ఉండే ఓటర్లకు ఓటు వేసే అవకాశాన్ని కల్పిస్తామని, కొన్ని నెలలుగా అధికార యంత్రాంగం చేస్తున్న కృషికి దీన్ని పరీక్షా సమయంగా భావిస్తున్నామన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా, న్యాయంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అందరి సహకారం అవసరమని కలెక్టర్ కోరారు.

- భారీ బందోబస్తు ఎస్పీ జి.ఆర్.రాధిక... పోలింగ్ జరిగే 13వ తేదీన 2000 మంది పోలీసులు, 11 పారా మిలటరీ బృందాలు, 2 ప్లటూన్లతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశాము. 7 అంతఃరాష్ట్ర, 4 అంతర జిల్లాల చెక్ పోస్టులు పని చేస్తున్నాయి. నియోజక వర్గానికి మూడు చొప్పున 24 ఎస్ ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి బృందాలు పని చేస్తున్నాయి. ఇప్పటి వరకూ రూ.4.39 కోట్ల విలువైన నగదు, బంగారం, వెండి, మద్యం లాంటివి సీజ్ చేశాము. 4624 మందిపై ముందస్తు గా బైండ్ ఓవర్ కేసులు నమోదు చేశామని కవాతులు, కార్డన్ సెర్చ్, 512 ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించామన్నారు. 268 రూట్లలో సెక్టార్ ఆఫీసర్‌లు పనిచేస్తున్నారన్నారు.

అరాచక పాలనకు చరమగీతం పాడండి

విశాలాంధ్ర-రణస్థలం : దేశంలో, రాష్ట్రంలో అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని రాష్ట్ర బీసీ సెల్ కన్వీనర్ కొత్తకోట్ల సింహాద్రి నాయుడు పేర్కొన్నారు. మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని దేశంలో రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం పాడి మంచి పరిపాలన కోసం కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారన్నారు. అన్నివర్గాలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాలను, ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవడానికి, ప్రైవేట్ పరం కాకుండా ఉండాలంటే కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రావాలని కోరారు. అందుకే ఈనెల 13వ తారీఖున జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలంటే ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటువేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కొత్తకోట్ల లక్ష్మి, ఎండ సూర్యనారాయణ, మీసాల రమణ, గణేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హింసా రాజకీయాలకు స్వస్తి పలుకుదాం!

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: జగన్మోహన్‌రెడ్డి హింసా రాజకీయాలకు, అరాచక పాలనకు స్వస్తి పలకాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపు నిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం స్థానిక మండల కేంద్రంలో కొత్తపేట నుంచి కోటబొమ్మాళి పెద్ద చెరువు వరకు టీడీపీ శ్రేణులతో కలిసి భారీ ఎత్తున బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అరాచక రాజకీయాలకు స్వస్తి పలకాల్సిన సమయం అసన్నమైందని, జగన్ బ్రాండ్ మద్యం తీసుకొచ్చి వేలాది మంది మహిళల మంగళ సూత్రాలు కొట్టేశారని, ఇప్పుడు భూములు కొట్టేయడానికి జగన్ ప్లాన్ వేశాడని విమర్శించారు. పట్టాదార్ పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మా ఉంటుందని, జగన్‌పోటో ఉన్న పాసు పుస్తకాన్ని చించి పారేయాలని మండి పడ్డారు. ఫ్యాన్‌ను మళ్ళీ తీసుకువస్తే మీకు ఉరి వేస్తాడు. అది మీకు అవసరమా.. మీరు వైసీపీకి ఉరి వేయాలి ఫ్యాన్‌కు ఉరి వేయండి..అని అన్నారు.ఈ సందర్భంగా కుటమి అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు గూర్చి వివరించారు. టీడీపీ తరుపున టెక్కలిలో అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంటు స్థానానికి రామ్మోహన్‌నాయుడు పోటీ చేస్తున్నామని మీరు సైకిల్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారీటితో గెలిపించాలని ఓటర్లుకు కోరారు. ర్యాలీలో కోటబొమ్మాళి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు అచ్చెన్నాయుడును గజమాతలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కింజరాపు హరివరప్రసాద్, బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్, పూజారిశైలజ, తర్ర రామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలు వద్ద మౌలిక సదుపాయాలు చూడాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు నిశితంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ స్పష్టం చేశారు. కంట్రోల్ రూంలో పోల్ డే మేనేజ్ మెంట్ పై ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలైన తాగునీరు, లైటింగ్, పిడబ్ల్యూడి ఓటర్లకు సదుపాయాలు, జనరేటర్, తదితరమైనవి చూడాలన్నారు. ఈవిఎంలపైన దృష్టి సారించాలని, ఈవిఎంలు పనిచేయక పోయినా వెంటనే సెక్టార్ అధికారులను సంప్రదించి వేరొక ఈవిఎంలు తీసుకొనేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెక్టార్ అధికారులు వద్ద ఈవిఎంలు రిజర్వ్ లో ఉంటాయన్నారు. జిపియస్ వ్యవస్థ ద్వారా వాహనాల సమాచారాన్ని తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో స్వీప్ నోడల్ అధికారి, డిఆర్డిఎ పిడి పి. కిరణ్ కుమార్, ఎంసిసి నోడల్ అధికారి సిపిఓ లక్ష్మీ ప్రసన్న, ఈవిఎంలు నోడల్ అధికారి కె. సుధ, ఎపిఎంఐపి డిడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నంలో వైసిపి గెలుపు లాంఛనమే...

ఏ.ఏం.సి మాజీ ఛైర్మెన్ గోగుల

విశాలాంధ్ర-కొత్తూరు... పాతపట్నం నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి రెడ్డి శాంతి గెలుపు లాంఛనమే ,పరిస్థితులు సానుకూలంగా ఉన్నాయని వైసిపి నాయకులు, ఏ.ఏం.మాజీ ఛైర్మెన్ గోగుల మాధవి ప్రతినిధి గోగుల వర ప్రసాద్ నాయుడు అన్నారు శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు నియోజికవర్గంలోని కొత్తూరు, హిరదండలం, ఎల్.ఎన్.పేట పాతపట్నం మెలియాపుట్టి, మండలాల్లో వైసిపి అభ్యర్థి రెడ్డి శాంతికి మెజారిటీ ఓట్లు రావడం తథ్యం అని గోగుల అన్నారు వైసిపి ప్రభుత్వం సిఎం జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వాన ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేసింది. వాటి ఫలాలు అన్ని వర్గాలకు అందాయన్నారు. వైసిపి నిర్వహి నిర్వహించిన ర్యాలీలకు ప్రజలు నుండి అనూహ్య స్పందన వచ్చింది ఇవన్నీ పాత పట్నంలో వైసిపి అభ్యర్థి రెడ్డి శాంతి విజయానికి సంకేతాలు అని వైసిపి నాయకులు ఏ.ఏం.సి మాజీ ఛైర్మెన్ గోగుల అన్నారు.

సొంతగూటికి రావడం ఆనందంగా ఉంది

విశాలాంధ్ర-కవిటి: సొంతగూటికి రావడం ఆనందంగా ఉందని బొగిడియాపుట్టుగ గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి బెజ్జిపుట్టుగ సర్పంచ్ ఎస్వీ నారాయణస్వామి, వైసీపీ యువ నాయకులు ఎస్వీ ప్రవీణ్ ఆధ్వర్యంలో బొగిడియాపుట్టుగ గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాల వారు టిడిపిని వీడి వైసిపి లోకి చేరారు. ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన ఉప సర్పంచ్ మంగమ్మ, బోగిడియా చందు, బి విశ్వనాథం, బి బాసు, బి బాలాజీ, బి వాసు దేవరావు,బి వెంకటేష్, బి రాము, బి దేనబంధు, దొంబురు, శివాజీ, బి చంద్రశేఖర్, పి బాబురావు, జన్ని లక్ష్మీనారాయణ, ఎర్రజమ్మ, కిరుమని, పుణ్ణాలు, లలిత, జానకి, ముకుంద తో పాటు సుమారు 50 కుటుంబాలు వైసీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి బెజ్జిపుట్టుగ సర్పంచ్ ఎస్వీ నారాయణస్వామి, వైసిపి యువ నాయకులు ఎస్వీ ప్రవీణ్ సమక్షంలో వైసిపి కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైసీపీలో చేరిన వారు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్న వైసీపీని వీడి గత కొద్ది రోజుల క్రితం తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని టిడిపిలో చేరిక పట్ల మనస్థాపానికి గురై తిరిగి వైసీపీలో చేరినట్లు తెలిపారు. తిరిగి సొంత పార్టీలోకి రావడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బీన కూర్మారావు తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

వెబ్ కాస్టింగ్ పక్కాగా పరిశీలన జరగాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: వెబ్ కాస్టింగ్ పక్కాగా పరిశీలన జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. జిపియస్, వెబ్ కాస్టింగ్ పరిశీలకులతో కంట్రోల్ రూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 75 శాతం పోలింగ్ కేంద్రాలను వెబ్ కాస్టింగ్ ద్వారా కవర్ చేసినట్లు చెప్పారు. ఫిర్యాదుల పరిశీలనకు వెబ్ కాస్టింగ్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ప్రతీ పోలింగ్ స్టేషన్ లో రెండు కెమెరాలు ఉంటాయన్నారు. ప్రతీ పోలింగ్ స్టేషన్ నుండి జిల్లా కేంద్రంలో ఉన్న కంట్రోల్ రూంకు పుటేజీ రావాలని వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద జరిగే ప్రతీ విషయం తెలియజేయాలన్నారు. సమస్య ఏమైనా ఉంటే వెంటనే తెలియజేయాలని తెలిపారు. నెట్ వర్క్ లేని ప్రాంతంలో వీడియో చిత్రీకరణ జరుగుతుందన్నారు. పుటేజీలను పక్కాగా పరిశీలించాలన్నారు. ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్ ప్రారంభమవుతుందని చెప్పారు. జిపియస్ ట్రాకింగ్ వ్యవస్థతో వాహనాలు బయలు దేరాయా లేదా ఎక్కడున్నాయో చూడాలన్నారు. పోలింగ్ అనంతరం వాహనాల సమాచారం తెలియజేయాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో కంట్రోల్ రూం నోడల్ అధికారి డిపిఓ టి. వెంకటేశ్వరరావు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

యుద్ధం ఏదైనా పేదవాడు గెలవాలి : వైసీపీ అభ్యర్థి తమ్మినేని

విశాలాంధ్ర-ఆమదాలవలస : రాష్ట్రంలో పేదవారికి పెత్తందారులకి మధ్య యుద్ధం జరుగుతోందని, పెత్తందారుల వైపు కూటమి సభ్యులు ఉండగా పేదవాడు ఓడిపోకూడదన్న ఉద్దేశంతో వారి పక్కన జగన్మోహన్ రెడ్డి ఉన్నారని యుద్ధం ఏదైనా పేదవాడే గెలవాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతా రాం అన్నారు. శనివారం ఎన్నికల ప్రచా రం ముగింపు సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి రైల్వే స్టేషన్ కూడలి వద్ద మాట్లాడారు. పేదవారికి అనేక సంక్షే మాలు అందించి జగన్మోహన్ రెడ్డి వారి గుండెల్లో గుడి కట్టుకొని ఉన్నారని అది చూసి ఓర్వలేని పెత్తందారులు వారిపై యుద్ధం ప్రకటించారని దీన్ని ప్రజలంతా గమనించి పేదవాడు గెలిచే విధంగా తీర్పు చెప్పాలని కోరారు. ప్రజల్లో విశ్వ సనీయత లేని కూటమికి గుణపాఠం చెప్పాలన్నారు.99 వాగ్దానాలు నెరవే ర్చిన జగన్మోహన్ రెడ్డి ప్రజల్లో విశ్వస నీయతకు మారుపేరుగా ఉన్నారని తెలిపారు. కనీసం 10 శాతం కూడా మేనిఫెస్టోను అమలు చేయలేని మోస పూరిత మాటలతో చంద్రబాబు నాయు దు ఉన్నారని అన్నారు. జగన్ ను వంట రిని చేసి యుద్ధం ప్రకటించారని ఆయన పేదవారి పక్షాన నిలవడమే పాపమని నిలదీశారు. అందుకనే పేదవాడు ఓడి పోకూడదని పెత్తందారీ వ్యవస్థ నిర్మూల న జరగాలని పిలుపునిచ్చారు. ముందు గా వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కూటమికి భయం పట్టుకుందని అందుకనే వారు అలవికాని వాగ్దానాలు చేస్తున్నారని విమర్శించారు. రాజకీయాలకు ఆఖరి సారిగా పోటీ చేస్తున్న తనకు ఫ్యాన్ ఓటేసి మద్దతు పలకాలని కోరారు. అక్కడ నుంచి ర్యాలీగా పట్టణం పుర వీధుల్లో తిరిగారు. ఈ కార్యక్రమంలో మండలాల నాయకులతోపాటు పట్టణ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బైరిపురం విద్యార్థిని ప్రతిభ

కలెక్టర్ చేతులమీదుగా బహుమతి ప్రధానం

విశాలాంధ్ర-కవిటి: స్వీప్ కార్యక్రమంలో బాగంగా ఓటేద్దాం శ్రీకాకుళం అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఎందుకు ఓటెయ్యాలి అనే అంశం పై జిల్లా ఎలక్షన్ అధికారి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సమూర్ నేతృత్వంలో పోస్టర్ రూపకల్పన పోటీలు నిర్వహించారు. ఈ మేరకు బైరిపురం గ్రామానికి చెందిన బల్లెడ రాజు, జ్యోతిల కుమార్తె, ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని బల్లెడ లక్ష్మీ సహస్ర ఓటర్లకు అవగాహనకు సంబంధించి వివిధ అంశాలను తెలియజేసేలా పోస్టర్ రూపొందించి మొదటి స్థానం సాధించింది. గురువారం శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యార్థిని లక్ష్మీ సహస్ర కు ప్రథమ బహుమతి గెలుచుకున్న సందర్భంగా 3వేలు రూపాయలు నగదు, షీల్డ్, ప్రశంసా పత్రం కలెక్టర్ మనజీర్ జిలాని చేతుల మీదుగా అందజేసి సన్మానించారు. విద్యార్థిని లక్ష్మీ సహస్ర చూపించిన ప్రతిభ పట్ల తల్లిదండ్రులు,గ్రామస్తులు అభినందించారు.

14 నుంచి భద్రమహంకాళి అమ్మ వారి ఉత్సవాలు

విశాలాంధ్ర-పొందూరు : మండల కేంద్రానికి సమీపంలోగల రాపాక జంక్షన్ గ్యాస్ గొదాం వెనుక వెలసి ఉన్న భద్రమహంకాళి అమ్మ వారి ఆలయం ఉత్సవాలు ఈనెల 14, 15, 16 తేదీల్లో ఘనంగా జరగనున్నాయి. ఈ విషయాన్ని ఆలయ అర్చకులు కుమిలి త్రినాథస్వామి తెలిపారు.వివిధ భజన బృందాల వారితో ఉమామహేశ్వరి భజన బృందం ఆధ్వర్యంలో 72గంటల పాటు అఖండ నామ సంకీర్తన జరుగుతుంది. 16న అమ్మ వారి సంబరం జరుగుతుంది. ఇదే రోజున లక్ష్మీపేట బృందంచే కోలాటం, రణస్థలం బృందం వారిచే శివభాగవతం ప్రదర్శన జరుగుతుంది. మధ్యాహ్నం అన్నసమారాధన జరుగుతుందని త్రినాథస్వామి పేర్కొన్నారు.

ఓట్లు పండగకి వచ్చేస్తున్నాం సొంతూళ్లల్లో మా వాళ్ళుకు ఓటేస్తాం

విశాలాంధ్ర-పోలాకి: సుదూర ప్రాంతాల నుండి ఓట్లు పండుగకు ముమ్మరంగా గ్రామాలకు చేరుకుంటున్నారు. రేపు సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో తమ పాత్ర పోషించుటకు ఓటర్లు సంయుక్తం అవుతున్నారు. సోమవారం రద్దీగా ఐదేళ్లకొకసారి వచ్చే ప్రజాస్వామ్య పండుగలో మేము సైతం భాగస్వామ్యులు కావాలని ఓటర్లు ఆసక్తి చూపుతున్నారు. ప్రజాస్వామ్యం నిర్మాణంకు తమ భాగస్వామ్యం ఎంతో అవసరమని ఓటేసేందుకు తమ సొంత ఊర్లకు ఓటర్లు తరలివెళ్తున్నారు. ఉపాధి కోసం సుదూర ప్రాంతాలైన విశాఖపట్నం విజయవాడ నెల్లూరు తిరుపతి తెలంగాణ ప్రాంతాలలో బ్రతుకుతెరువు కోసం జిల్లా వాసులు వలస వెళు న్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన జిల్లావాసులు స్వస్థలాలకు వెళ్లేందుకు రైళ్లు, ఆర్టీసీ,ప్రైవేట్ బస్సుల్లో ఓటర్లు కిటకిటలాడుతున్నారు.

కులరాజకీయాలు చేస్తున్నది వైసిపినే

- ఎమ్మెల్యే అశోక్‌ను దుర్భాషలాడింది వైసిపి నేతలే
- యాదవ సామాజిక వర్గ నాయకులు కొర్రాయి వాసు యాదవ్

విశాలాంధ్ర-కవిటి: సోంపేట మండలం సంది కొత్తూరు గ్రామంలో ఇటీవల జరిగిన టిడిపి ఎన్నికల ప్రచారంలో యాదవులపై దాడిని ఖండిస్తూ యాదవ సామాజిక వర్గ నాయకులు, బీసీ రాష్ట్ర కో కన్వీనర్ కొర్రాయి వాసు యాదవ్‌తో పాటు పలువురు యాదవ సామాజిక వర్గ నాయకులు వైసిపి నాయకులపై మండిపడ్డారు. ఈసందర్భంగా యాదవ సామాజిక వర్గ నాయకులతో కలిసి కొర్రాయి వాసు యాదవ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సంది కొత్తూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపడుతుందని ముందస్తు సమాచారంతోనే వైసిపి నేతల ఇళ్లల్లో కాపు సామాజిక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు యాదవుల ఇళ్లల్లో తలదాచుకుని తెలుగుదేశం పార్టీ ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ను దుర్భాషలాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు వైసీపీ జెండాలను చూపి రెచ్చగొట్టారని అదే క్రమంలో తెలుగుదేశం పార్టీ జెండాను వైసీపీ గూండాలు కాళ్ల కింద వేసి తొక్కే ప్రయత్నం చేశారని తెలిపారు. అదే క్రమంలో ఇరు పార్టీలు మధ్య గొడవ చోటుచేసుకుందని తెలిపారు. ఈ ఘటనను మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అలుసుగా తీసుకొని యాదవులపై కపట ప్రేమ నటిస్తూ నా యాదవ సోదరులు ను ఎమ్మెల్యే అశోక్ అనగదొక్క ప్రయత్నం చేస్తున్నారని అనడం దెయ్యాలు వేదాలు చెప్పే చందంగా ఉందని ఎద్దేవా చేశారు.ఇదే ఘటనను అలుసుగా తీసుకొని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ ప్రెస్ స్టేట్మెంట్ ఇచ్చారని ఈ ఘటనను తెలుగుదేశం పార్టీ తరవున యాదవ సామాజిక వర్గ నాయకులు ఖండిస్తున్నారని మండిపడ్డారు. అయ్యా సాయిరాజుగారు సార్వత్రిక ఎన్నికల ముందు యాదవ సామాజిక వర్గం గుర్తుకు వచ్చిందా అని అన్నారు.గతంలో ఇచ్చాపురం నియోజకవర్గంలో ఉలాల బాలయ్య పై కుర్చీ ఎత్తినప్పుడు యాదవులపై ప్రేమ గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఈ మధ్యకాలంలో భారతీ దివ్యపై వైసీపీ నేత దుర్భాషలాడినప్పుడు మీరు ఏవిధమైన క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు.మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇచ్ఛాపురం మండల ఎంపీపీ పై యాదవులను అనుగదొక్కే ప్రయత్నం చేశారని ఇవన్నీ యాదవ సామాజిక వర్గం గమనిస్తూనే వుందని అన్నారు.సార్వత్రిక ఎన్నికల సమయంలో కుల రాజకీయాలు చేసే ప్రయత్నం చేస్తున్నారే తప్ప ఇందులో వాస్తవం లేదని అన్నారు.యాదవ సామాజిక వర్గం వారంతా తెలుగుదేశం వైపు ఉన్నారని భయంతో నేడు కుల రాజకీయాల వైపు ప్రయాణిస్తున్నారని అన్నారు.ఈ విషయం యాదవ సామాజిక వర్గం మొత్తం తెలుసుకుందని అన్నారు. వైసిపి ఓటమికి ప్రధాన కారణం యాదవ సామాజిక వర్గ నాయకులు అనే గుర్తించే సమయం వస్తుందని అన్నారు. నేడు ఇచ్చాపురం నియోజకవర్గ యాదవ సామాజిక వర్గానికి చెందిన వారంతా 85 శాతానికిపైగా తెలుగుదేశం పార్టీ వైపు ఉన్నారనీ అన్నారు.ఈ విషయాన్ని జీర్ణించుకోలేని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయి రాజ్ యాదవుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో యాదవ సామాజికవర్గ నాయకులు నర్తు పురుషోత్తం, కడియాల వెంకటరావు, పత్రి తవిటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుని వృధా చెయ్యకండి

- రాష్ట్ర శ్రీ శయన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ గుజ్జల

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఓటు హక్కుని వృధా చెయ్యకండని, ఓటు, మన నైతిక హక్కని, ప్రతీ ఒక్కరూ తమ ఓటుని వినియోగించుకోవాలని రాష్ట్ర శ్రీ శయన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ గుజ్జల. రాందేవ్ గాంధీ శనివారం నక్కవీధిలో ఒక ప్రకటనలో తెలిపారు. మన ఓటుతో సరైన నాయకున్ని ఎన్నుకునే అవకాశం ఉందని, రాష్ట్రంలో నిరుద్యోగులు సంఖ్య రోజు రోజుకూ పెరుగుతున్నారని, కొన్ని ముఖ్య కూడాలిలో రోడ్లు సరిగాలేవని అన్నారు. జిల్లాలో పరిశ్రమలు వస్తే నిరుద్యోగులకు ఆసరాగా ఉంటుందన్నారు. ప్రతీ ఒక్క ఓటు చాలా కీలకమైనదని, ఒక్క ఓటే విజయాన్ని నిర్ణయిస్తుందని, అదే విజయానికి నాంది అని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలంతా తమ ఓటుని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గంట్రేడు వీధుల్లో తమ్మినేని రోడ్ షో

విశాలాంధ్ర-పొందూరు: ఆమదాలవలస నియోజకవర్గ వైసిపి అభ్యర్థి తమ్మినేని సీతారాం మండలం గంట్రేడు గగన వీధుల్లో ఘనంగా రోడ్ షో నిర్వహించారు. తమ్మినేని కి గంట్రేడిలో ఘన స్వాగతం లభించింది. పురవీధుల్లో మహిళలు నుదుట విజయ తినక%శీ% దిద్ది, మంగళ హారతులతో స్వాగతం పలికారు. గ్రామంలో ప్రజలు ఘనంగా ఆదరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపే జగనన్న రుణం తీర్చుకోవడానికి ఫ్యాను గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. యావత్ భారత దేశంలో ఏ ప్రభుత్వము పేదలకు అందించ లేనటువంటి అనేక పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ కే దక్కిందని వివరించారు. విద్యా వైద్యంపేదవాడి సొంతింటి కలనెరవేర్చిన జగన్మోహన్ రెడ్డిని ఆదరించి మరో మారు ముఖ్యమంత్రి చేయాలనికోరారు.పేదల ప్రభుత్వం కోసం అహొరాత్రుదు శ్రామించి పనిచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని అటువంటి వ్యక్తులను మరో మారు అవకాశం ఇస్తేరాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తారన్నారు.ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులుపప్పల రమేష్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు కొ%శీ%చాడ రమణమూర్తి,రాష్ట్ర వైసీపీవాణిజ్య విభాగ్కార్యదర్శిబండారు జయప్రతాప్ కుమార్,బొడ్డేపల్లి ప్రసాద్,జనార్దన్ రావు,వడగా రమణమ్మ,కొన్న సత్తిబాబు, వెంకట్రావు,రామారావు, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు లో టీడీపీ భారీ ర్యాలీ

విశాలాంధ్ర-కొత్తూరు: మండల కేంద్రం కొత్తూరు లో శనివారం టీడీపీ అభ్యర్థి మామిడి గోవిందరావు విజయానికి స్థానిక ఆ పార్టీ నాయకులు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వర ప్రసాద్ రావు ఆధ్వర్యంలో పెద్దయెత్తున పలువురు మహిళలు ప్రచారం నిర్వహించారు టీడీపీ సూపర్ సిక్స్ హామీలు ను వివరించారు బాబు సిఎం అయితే నే సమాజంలో అన్ని వర్గాలకు సమాన న్యాయం జరుగుతుంది అని వైస్ ఎంపీపీ లోతుగెడ్డ అన్నారు. ప్రచారంలో టీడీపీ నాయకులు ఎల్.లక్ష్మి నారాయణ వై.దాస్ నాయుడు ,టీ.తిరుపతి రావు పలువురు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్నికల ప్రచారం

- తాయలాలకు తయారు
- వినూత్న రీతిలో ప్రచారాలు
-గెలుపే లక్ష్యంగా ఎత్తులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఇటీవల నెల రోజులు నుంచి పోటీ బరిలో ఉన్న అభ్యర్థులు వారి వడియాలు వాడి వేడి గా ఎన్నికల ప్రచారాలు నిర్వహించారు. ఎలక్షన్ తేదీ దగ్గర పడటంతో 48 గంటల ముందుగా ప్రచారాన్ని నిలుపు చేయాల న్న ఎన్నికల కమిషన్ ఆదేశంతో శనివారం సాయంత్రం 6 గంటలకు మైకులు, డీజే లు మూగబోయాయి. ఎన్నికల సమరానికి సమయం ఉండడంతో తాయిలా లు అందించేందుకు అంతా తయారయ్యారు. పది రోజులుగా వాటర్లను ఆక ట్టుకునేందుకు వివిధ రూపాల్లో థాయిలాండ్ అందిస్తున్న స్థానిక నాయ కులు ఎన్నికల ప్రచారం నిలిచిన తర్వాత వాటికి మరింత ఎక్కువగా అందించేం దుకు సిద్ధపడుతున్నారు. మందు, మద్యం అందించే క్రమంలో నాయకులు నిమగ్నమై నారు. తమ అభ్యర్థికి, ఫలా నా గుర్తుపై ఓటు వేయాలంటూ వాటిని అందించే ప్రయత్నాలు చేస్తున్నారు.

వినూత్న రీతిలో ప్రచారాలు... ఎన్నికల ప్రచార సమయంలో గ్రామాలు వార్డులలో స్థానిక నాయకులు మునుపే న్నడు లేని విధంగా వినూత్న రీతిలో ప్రచారాలు నిర్వహించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అమలు చేయడంతో వాటిని అతిక్రమించ లేకపోయా రు. మరో మార్గంలో సమాలోచనల పేరు తో కార్యక్రమాలు నిర్వహించి ఓటర్లకు తగిలాలిచ్చే పనులు నిర్వహించారు. మరి కొంచెం ముందుకెళ్లి గ్రామం, వార్డు లో ఉన్న నాయకుడు పుట్టినరోజు అని పేరుతో ప్రోత్సాహంగా మందు విందు ఏర్పాటు చేశారు. ఇటీవల పట్టణంలో ఆ కార్యక్రమాలు జోనందుకున్నాయి. ఒక పార్టీ వారు చేశారని మరో పార్టీవారు వారు చేశారని ఇంకొకరు ఇలా ఒకరిని మించి ఒకరు ఓటర్లను ప్రలోభపెట్టే మార్గాలను ఎంచుకున్నారు. ఈ పుట్టి నరోజు వేడుకలు పట్టణంలో పలు చర్చిలకు దారి తీసాయి. ఏది ఏమైనా తమ నాయకుడు అత్యధిక మెజారిటీతో గెలవాలని ఉద్దేశంతో వినూత్న రీతిలో ప్రచారాలు నిర్వహించారు. మొదటి నుంచి కూడా నాయకుల ప్రచారాల్లో ఎన్నికల అధికారులు నాయకులు చేస్తున్న ఖర్చులను పరిశీలించి లెక్క కట్టేందుకు వారి ఎన్నంటే ఉండేవారు. వెనుక వచ్చిన కార్యకర్తలు అభిమానులు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో తోటల్లోనూ సందుల్లోనూ పిక్నిక్, పుట్టినరోజు, వేడుకంటూ బ్యానర్లు విందు భోజనాలు చేసేవారు. వీటిని కూడా వారి ప్రచారా లకు దూరంగా నిర్వహించేవారు.

అభ్యర్థుల ప్రచారాల్లో అపశృతులు... అభ్యర్థులు తమ ప్రచారాల్లో కొన్నిచోట్ల ప్రాంతాల పరిస్థితులను అనుకూలంగా ప్రచారాలను ఘాటుగా నిర్వహించారు. ఒక నాయకుడు సింధు వాడ ప్రచార సభలో జనం రాకపోవడంతో దత్తత గ్రామంలో ఇదేం నిర్వాహకమంటు చిందులు వేశారు. మీకు రానీయకుండా చేసిన నాయకుల తాటతీస్తానంటూ ఒక రాజకీయ శబ్దాన్ని చేశారు. తమకు రోడ్డు సౌకర్యం లేదంటూ ఆటోలను అడ్డగించి నిరసన తెలిపారు. ఇంకో పార్టీ అధినేత ఒక పెద్ద గ్రామంలో సభ జరుగుతున్న నేపథ్యంలో ప్రతిపక్ష నాయకుడుపై వ్యక్తిగత దూషణలకు దిగారు. అక్కడే ఉన్న అభ్యర్థి ఆ వ్యక్తిని నివారించ కపోవడంతో గ్రామంలో పరిస్థితి తారు మారయ్యే విషయం కనిపించింది. దీంతో తప్పు తెలుసుకున్న నాయకుడు గ్రామ ప్రజలకు వివరణ ఇస్తూ ఇవి స్థానిక ఎన్నికలు కావని కేవలం శాసనసభకు పార్లమెంటుకు జరుగుతున్న ఎన్నిక లంటూ ఇందులో స్థానికతను జోడించు రాదని శుతి మెత్తగా బోధించారు. అదే గ్రామానికి చెందిన వ్యక్తి వలస దారులను ఓటు వేసేందుకు తెప్పించేందుకు కొంత మొత్తాన్ని నేతల వద్ద నుంచి సేకరించా రు. ఆయనకున్న వ్యసనం మేరకు ఆ మొత్తాలను పోగొట్టుకున్నట్టు గ్రహించిన అధినాయకుడు వెంటనే మరో వర్గాన్ని సమయత్వం చేసి గ్రామస్తులను ఓటు వేసేందుకు వచ్చే విధంగా చర్యలు తీసుకున్నారు. అప్పటికే వారికి ఓ ఏసీ బస్సు బుక్ చేసి రప్పించేందుకు ప్రతిపక్ష నాయకుడు అన్ని చర్యలు చేసినట్లు తెలిసింది. వార్డు, గ్రామాల్లో కొంతమంది నాయకులు దొరికినంత దోచుకునేందుకు దారులు వెతుకుతున్నట్లు తెలుస్తుంది. గ్రహించిన అధిష్టానం వేరే మార్గాల ద్వారా ఓటర్లు ను వసు పరుచుకునేందు కు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తమ నాయకుడు గెలుపే లక్ష్యంగా ఒక్కొ క్క కార్యకర్త సుశిక్షితులైన సైనికులు వలె పనిచేస్తున్నారు. గెలుపు అంచున మా నేత ఉన్నాడంటూ లేదు మానేతే ఉన్నా డంటూ ప్రచారాలను ముమ్మరం చేశారు. ఓటింగ్ సరళి సోమవారం జరిగినా అనం తరం ఎవరికి ఓటర్ దేవుడు కరుణిస్తాడో వేచి చూడాల్సి ఉంది.

పలాస నియోజకవర్గంలో టెన్షన్...టెన్షన్..!

విశాలాంధ్ర,పలాస: పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు సోమవారం జరగనుండడంతో పలాస నియోజకవర్గం రాజకీయాలు శర వేగంగా మారిపోతున్నాయి. పోటీ చేస్తున్న అభ్యర్థుల్లోను, రాజకీయ పార్టీల కార్యకర్తల్లో టెన్షన్.. టెన్షన్.. నెలకొంది. వైసిపి అభ్యర్థి డా. సీదిరి అప్పలరాజు, ఎన్.డి.ఎ కూటమి టీడీపీ అభ్యర్థి గౌతు శిరీషల మధ్య గట్టి పోటీ నెలకొంది. 2009లో ఈ నియోజకవర్గ ఏర్పడిన తర్వాత ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు మును పెన్నడూ లేని విధంగా జరుగుతున్నాయని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. ఎన్నికల ఫలితాలు కూడా ప్రత్యేకంగా కనిపించే అవకాశం ఉంటుందని పలువురు అంచనా వేస్తున్నారు. ఇతర ప్రాంతాలకు ఉపాధి కోసం వెళ్లిన ఓటర్లు స్వగ్రామాలకు చేరుకుంటున్నారు. మరోపక్క ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు నియోజవర్గంలో ఈ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ను ఎక్కువగా వినియోగించుకున్నట్లు సమాచారం. ఈ నియోజకవర్గంలో కొత్తగా చేరిన యువత ఓట్లు కూడా ఉన్నాయి.ఈ మూడు వర్గాల ఓట్లు ఏ రాజకీయ పార్టీ అభ్యర్థికి ఎక్కువగా అనుకూలంగా ఉంటే ఆ రాజకీయ పార్టీ అభ్యర్థి ఈ ఎన్నికల్లో గెలుపు వరంగా గట్టెక్కే అవకాశాలు ఉన్నాయని పరిశీలకులు పేర్కొంటున్నారు.

ఇంకా అందని ఓటర్ స్లిప్పులు..

పలాస నియోజవర్గం పరిధిలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ తోపాటు మందస పలాస వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో అనేక చోట్ల ఎన్నికల విధుల్లో భాగంగా పంపిణీ చేయవలసిన ఓటర్ స్లిప్పులను సిబ్బంది ఓటర్లకు అందజేయలేదు. దీంతో స్లిప్పులు అందని ఓటర్లు ఆందోళన చెందుతున్నారు. ఒక కుటుంబంలో ఓటర్లకు కొంతమందికే స్లిప్పులు ఇచ్చి మరి కొంతమందికి ఇవ్వకపోవడం వంటి సంఘటనలు అక్కడక్కడ జరిగాయన్న సమాచారంతో ఓటు వేసేందుకు మక్కువ చూపే వారిలో నిరాశ వెంటాడుతోంది. దీంతో పోలింగ్ శాతం తగ్గే అవకాశాలు ఉన్నాయని పలువురు అంటున్నారు. ఇది ఇలా ఉండగా శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం ముగియనున్నడంతో పోటీ చేస్తున్న రాజకీయ పార్టీలు ఇక ఓట్ల కొనుగోలుపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఓటర్లను ప్రలోభ పెట్టి తమ వైపు తిప్పుకునేందుకు తాయిలాలు అందించేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు బోగట్ట. మున్సిపాలిటీ ప్రాంతాల్లో వార్డులు వారీగా, గ్రామీణ ప్రాంతాల్లో వీధుల వారీగా ఓట్లను కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ముందుగా అనుకున్నట్లు చోటా నాయకులను ఎంపిక చేసి వారి ద్వారా ఓటర్ లకు తాయిలాలు చేరే విధంగా ప్రణాళికలు వేసినట్లు సమాచారం. అయితే పార్టీలు ఎంపిక చేసిన చోటా నాయకులు పంపిణీ చేస్తారో లేదోనని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో వైసిపి టిడిపి అభ్యర్థులు ఎలాగైనా విజయం సాధించాలని పట్టుదలతో కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎంత డబ్బైనా విచ్చలవిడిగా ఖర్చుపెట్టి విజయం దిశగా అడుగులు వేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఓటర్ లు మాత్రం ఎవరు వైపు మొగ్గు చూపిస్తున్నారో తెలియకుండా గుంభనంగా ఉన్నారు. ఇరు పార్టీ వాళ్ళు ఇచ్చిన తాయిలాలు అందుకొని ఏ పార్టీకి తమ అమూల్యమైన ఓటు వేస్తారో తెలియకుండా ఉంది. అభ్యర్థుల జాతకాలు మరి రెండు రోజుల్లో ఇనుప పెట్టెలో భద్రంగా ఉంటుంది. ఫలితాలు వచ్చేవరకు ప్రతి ఒక్కరిలో టెన్షన్ నెలకొంటుంది.

ఎన్డీయే కుటమికే కళింగకోమటిల మద్దతు

టీడీపీ రాష్ట్ర బిసి కళింగ కోమటి సాధికారిక కన్వీనర్ బోయిన గోవిందరాజులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన కళింగ కోమటిలంతా ఎన్డీయే కూటమి అయిన టీడీపీ, జనసేన, బేజేపీ పార్టీలకే తమ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని టీడీపీ రాష్ట్ర బీసీ కళింగ కోమటి సాధికారిక కన్వీనర్ బోయిన గోవిందరాజులు అన్నారు. ఆయన శనివారం స్థానిక బోయిన గోవిందరాజులు వైశ్య కళ్యాణమండపంలో ఉత్తారాంధ్రకు చెందిన కళింగకోమటి సంఘ నాయకులతో విలేకర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 2014 ఎన్నికల ముందు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడులు అధికారంలోకి వచ్చిన వెంటనే కళింగ కోమటిలను బీసీలో చేర్చుతానని మాట ఇచ్చి అధికారంలోకి రాగానే బీసీలో చేర్చారని, మళ్ళీ ఇప్పుడు చంద్రబాబు ఇటీవల శ్రీకాకుళంలో జరిగిన సభలో కళింగ వైశ్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే ఓబీసీలో చేర్చుతానని, చట్టసభలలో స్థానం కల్పిస్తానని మాట ఇచ్చారని అందుకే తమ సంఘ నాయకులంతా ఉత్తరాంధ్రలో అన్ని నియోజకవర్గలలో కళింగ వైశ్యులతో సమావేశాలు నిర్వహించి తమ కులమంతా ఎన్డీయే కూటమి అభ్యర్థులకు ఓటువేసి గెలిపించాలని తీర్మాణించుకున్నామని ఆయన తెలిపారు. వివిధ పార్టీలలో పెద్దపెద్ద పదవులు చేపట్టిన కళింగ కోమటిలంతా ప్రస్తుతం టీడీపీలోకి వచ్చారని ఆయన తెలిపారు. గత ఎన్నికలు ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కళింగ కోమటిలను ఇచ్చిన ఒక్క హామీకూడా నెరవేర్చలేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ డైరెక్టర్ జామి వెంకటరమణ, సోంపేట వైశ్య సంఘం అధ్యక్షుడు సాన షణ్ముఖరావు, టెక్కలి వైశ్య సంఘం అద్యక్షుడు లాడి శ్రీను, రణస్థలం వైశ్యసంఘం అద్యక్షు డు, బీజేపీ నాయకుడు నారాయణశెట్టి శ్రీని వాసరావు, నరసన్నపేట మాజీ సర్పంచ్ ఉన్నా పెద్దబాబు, ఎచ్చెర్ల కళింగ కోమటి సంఘం అధ్యక్షుడు కె.వి.వి.ఎస్. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన యూత్ ఐకాన్స్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: అభివృద్ధికి పునాది టీడీపీ ప్రభుత్వమని స్థానిక సూర్యమహల్ ప్రాంత యూత్ ఐకాన్స్ స్థానిక ఎంపీ కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలంతా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, శ్రీకాకుళం నియోజకవర్గ కూటమి అభ్యర్థి గొండు. శంకర్, ఎంపీ అభ్యర్థి యూత్ ఐకాన్, లోకసభలో గలమెత్తిన కింజరాపు. రామ్ మనోహర్ నాయుడును అత్యధిక ఓట్లతో గెలిపించి రాష్ట్ర అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ బాగామవ్వాలని ఈ సందర్భంగా కోరారు. ఎంపీని కలిసింక్ వారిలో పట్నాయకుని.మధు, బి.దిలీప్ కుమార్, కింజరాపు. దుస్యంత్, కోన .రవి,ఇప్పిలి. కోషోర్, కె. శ్రీను, కె.లోకేష్, కె.గోవిందా రావు, కె.వెంకీ, కె.కళ్యాణ్, కె.కుమార్, కె.ఢిల్లీ రావు, అనూప్ తదితరులున్నారు.

శతశాతం ఓటును వినియోగించుకోవాలి

వెలుగు ఏపీఎం లలిత, ఏపీఓ రవిలు

విశాలాంధ్ర - వెంళియహవుట్టి: గ్రామాలలో జరగ నున్న ఎన్నికల ప్రక్రియలో ఓటు హక్కు ను స్వేచ్ఛయుత వాతావరణంలో శతశాతం వినియోగించుకోవాలని వెలుగు ఏపీఎం లలిత, ఏపీఓ రవిలు అన్నారు. శనివారం నాడు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్లకు అవగాహన కల్పించే దిశగా "నీ ఓటు-నీ భవిష్యత్తు" కార్యక్రమంలో భాగంగా స్థానిక వెలుగు కార్యాలయం నుండి తహశీల్దారు కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీ ఓటు, నీ హక్కని ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో వారితో పాటు వెలుగు సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు వాలంటీర్లు టీడీపి లో చేరిక

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామానికి చెందిన ఇద్దరు వాలంటీర్లు (మాజీ)శనివారం తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఇంతకు ముందు రాజీనామా చేసిన ముద్దాడ మణి శంకర్, ఇటీవల రాజీనామా చేసిన బైరి లోకేష్ లు తెదేపా రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో కండువాలు వేసుకున్నారు. టెక్కలి నియోజకవర్గం తెదేపా అభ్యర్థికింజరాపు అచ్చెన్నాయుడు ఎన్నికల ప్రచారం లో భాగంగా సంతబొమ్మాళి లో ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తు కే ఓటు వేయాలని కోరారు.